బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

- తెలంగాణ పచ్చబడడంతో.. కాంగ్రెసోళ్ల కండ్లు మండుతున్నాయి..
- ఇంటింటి ప్రచారంలో బండ్లజ్యోతి, సాకేత్‌రెడ్డి

గద్వాలలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి

ధరూరులో ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీటీసీ శివలీల

కేటీదొడ్డిలో ఈవీఎంపై తెలుపుతున్న వెంకటేశ్‌గౌడ్

గద్వాల అర్బన్, నవంబర్ 26 : పచ్చని తెలంగాణను, పైసిడి పైరుల తెలంగాణను పాడుబడ్డ తెలంగాణగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, తనయుడు సాయిసాకేత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి మద్దతును కోరుతూ పట్టణంలోని 2,13వ వార్డుల్లో ఇంటింటి, దారి పొడవునా ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని రెండోసారి గద్వాలకు సేవ చేసే భాగ్యం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పంటలకు సాగునీటితో, రైతుబంధుతో, 24 గంటల కరెంట్, శుద్ధమైన తాగునీటితో ఆరోగ్యం, దళిత బంధు, బీసీబంధు, మైనారిటీబంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, వంటి ప్రజారంజక పథకాలతో తెలంగాణ రాష్ట్రం పచ్చబడుతుంటే కాంగ్రెస్‌సోళ్ల కండ్లు మండుతున్నాయి. ఎందుకంటే ఎంతైన ఢిల్లీ పెద్దల పెత్తనంతో నడిచే పార్టీ కాబట్టి కలగూర గంప నాయకులకు కండ్లుమండి మన మీద అభాండాలు వేస్తూ ప్రగల్భాలు పలుకుతున్నారు. అలాంటి వారిని, వారి ఆలోచనలను, వారి గ్యారెంటీల మాయమాటలను ప్రజలమైన ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. అందుకే కరెంట్ తగ్గిస్తామంటారు, సాగు దండగా అంటారు, డిక్లరేషన్ అంటారు కాని నాయకులకు క్లారిఫికేషన్ వుండదు. కర్ణాటకలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కలిసి మాట్లాడుకోరు, మన గద్వాలలో కూడా ప్రారంభంలో రంకులాటలు, గుద్దులాటలు మనమంతా కండ్లతో చూశాం. డబ్బులకు టికెట్ కొనుగోలు చేసి దొంగదారిన గెలిచిన అలంపూర్ మూట బొంకు మాటలతో గద్వాలలో గెలవాలని చూస్తుంది. పసిడి పైరుల తెలంగాణ లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేస్తుంటే, తమ స్వంత ఎదుగుదలే లక్ష్యంగా ఓటుకు నోటు దొంగకు మూటలు ముట్టజెపి, మనమీద మోతలు పెట్టి సంపాదించుకోవడానికి కంకణం కట్టుకున్నారు. అలాంటి పప్పులు ఇక్కడ ఉడకవు. మన నాయకుడు కేసీఆర్ సారథ్యంలో ఎలాంటి కుట్రలనైన ఎదుర్కోవడానికి గుండె ధైర్యంతో గులాబీజెండాను అస్త్రంగా చేసుకుని వస్తున్నాడు. ఆ రథసారథికి మనమంతా అండగా నిలబడి కార్ గుర్తుకు ఓటేసి ప్రగతియుద్ధంలో 30 తేదిన మూకుమ్మడిగా మద్దతు తెలపడమే మన కర్తవ్యమన్నారు. అలా గనక మనం యుద్ధంలో గెలిపిస్తే రైతుబంధు రెట్టింపు అవుతుందన్నారు. కాబట్టి ప్రజలం ఏకగ్రీవంగా3 కారుకు మద్దతు తెలుపుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం

ధరూరు, నవంబర్ 26 : ఎన్నికలు సమయం దగ్గర పడుతుండడంతో గులాబీ శ్రేణులు ప్రచారంలో ప్రజలతో మమేకమై కదులుతుండడంతో వీధులన్నీ గులాబీమయమై గుభాలిస్తున్నాయి. సౌభాగ్యలక్ష్మి కానుకగా ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న కేసీఆర్ కార్ గుర్తుకు మహిళలు తోడుగా వుంటామని మూకుమ్ముడిగా ప్రచారంలో పాల్గొంటున్నారు. మండల కేంద్రంలో ఎంపీటీసీ శివలీల ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పథకాలను తెలిపారు. అలాగే జాంపల్లి, నెట్టెంపాడు గ్రామాల్లో జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి ప్రచారంలో పాల్గొని పెద్దన్న కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలబడి అందరం కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, పార్టీ మహిళా అధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు.

కేటీదొడ్డిలో..

కేటీదొడ్డి, నవంబర్ 26 : ముఖ్యమంత్రి కేసీఆర్ మన కోసం చాలా చేశాడని ఆయన రుణం తీర్చుకోలేనిదని, ఇప్పుడు ఆయన రుణం తీర్చుకునే సమయం వచ్చింది కారు గుర్తుకు ఓటేసి కృష్ణన్నను గిఫ్ట్‌గా ఇద్దామని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పసి బిడ్డ నుంచి పండు ముసలి వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉండి బతుకుపై భరోసానిచ్చారని తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం..

మల్దకల్, నవంబర్ 26 : ఎన్నికలు ఇంకా నాలుగు రోజులు మిగిలి ఉండటం వల్ల ప్రచారానికి కూడా కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటం వల్ల బీఆర్ఎఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం గ్రామగ్రామాన జోరుగా కొనసాగుతోంది. ఆదివారం మండల కేంద్రంతో పాటు పావనంపల్లి, పెద్దపల్లి, నాగర్‌దొడ్డి,శేషంపల్లి, పాల్వాయి, అమరవాయి, ఉల్గెపల్లి, అడవిరావుల చెర్వు, తాటికుంట, , విఠలాపురం, నీలిపల్లి, మద్దెల బండ, నేతువానిపల్లి తండా, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తరపున ఇంటింటి ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు నిమగ్నమయ్యారు. ఆయా గ్రామాల్లో ప్రచారంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వస్తే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలాగే మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీనియర్ బీఆర్ఎస్ నాయకుల సతీమణులు ప్రచారం సాగించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండోఅధ్యక్షుడు తిమ్మారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విస్తృతంగా ప్రచారం

గట్టు, నవంబర్ 26 : గద్వాలకు సుస్థిర ప్రగతి అందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించుకోవడమే మన కర్తవ్యమని ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రం, మండలంలోని చాగదొణ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి కృష్ణన్నను గెలిపిద్దామని ఆయన ప్రజలను కోరారు. గట్టు ఎత్తిపోతల నీళ్లు మనకు రెండు పంటలకు సరిపడా అందాలంటే అందరం బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడడమే మన ముందున్న కర్తవ్యంగా భావించాలన్నారు. కాంగ్రెస్ మాటలు వింటే మనం మళ్లీ ఏడారిలో నీళ్లకోసం వెతుకులాట తప్పదన్నారు. కాబట్టి కారు గుర్తుకే ఓటేసి గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నెట్టెంపాడులో ఈవీఎంపై కారుగుర్తుకు చూపిస్తున్నదృశ్యం

మల్దకల్‌లో ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

పెద్దపల్లిలో ప్రచారంలో పాల్గొన్న మహిళలు

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

ధరూరు, నవంబర్ 26 : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శివానంధన్‌గౌడ్ అన్నారు. అదివారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల రూట్‌వాచ్ నిర్వహింస్తుండగా పారుచర్ల గ్రామానికి వెళ్లే దారిలో రైల్వేఓవర్ బ్రిడ్జి వద్ద ఇద్దరు వ్యక్తులు బైక్‌పై అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డారు. ద్విచక్ర వాహణాలపై ఐదు కాటన్ల మద్యం తరలిస్తూ మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన తిమ్మప్ప బోయ సవారన్న, ఆంజనేయులు హరిజన సవారన్న అనే వ్యక్తుల నుంచి మద్యం స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన విలువ రూ.42,300 ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అక్రమ మద్యం, నగదు రవాణాలు నిషేధం, ఎవరైన అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

గార్లపాడులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న సభ్యులు

ధరూరు, నవంబర్ 26 : ప్రజాస్వామ్య భారతదేశానికి అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఆదివారం యువకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గార్లపాడు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యారెడ్డి, ఉపసర్పంచ్ బుజ్జన్న, యూత్ నాయకులు శివరాజ్, సువార్త తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో..

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 26 : మండలంలోని ఎర్రవల్లిచౌరస్తాలో పదోపటాలంలో అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం రోజు రాజ్యంగా ప్రవేశిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈఆర్.ఐలు వెంకటేశ్వర్లు,రాజారావు,గోపాల్,జే.ఏ సతీష్,అధికారులుపాల్గొన్నారు.

నేడు ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణం

అయిజ, నవంబర్ 26 : మండలంలోని ఉత్తనూర్ గ్రామంలోని ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణం పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు. అనంతరం శ్రీవారి రథంపై గ్రామంలోని పురవీధుల గుండా విహరించి భక్తులను కటాక్షించనున్నట్లు పేర్కొన్నారు. కల్యాణానికి భక్తులు అశేష సంఖ్యలో తరలి వచ్చి స్వామికృపకు పాత్రులు కావాలని కోరారు.

గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 26 : ఎన్నికలకోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోదండాపూర్ పోలీస్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ రితిరాజ్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు పోలీసులు, కేంద్రబలగాలతో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్న షేక్‌పల్లి గ్రామంలో మిలటరీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతీ వీధి తిరిగి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఎలక్షన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని, గ్రామాల్లో మద్యం విక్రయించరాదని, ఎన్నికలకోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794